



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

బుధవారం | 1 అక్టోబర్ 2025





పదవుల కేటాయింపులో

# రాజంపేట జాడెక్కడ?




-ప్రతి సారి నిరుత్సాహమే,,

-ఆశల పల్లకిలో క్యాడర్,,

**ఆత్రుతగా తెలుగు తమ్ముళ్లు,,**

-టిడిపి ఓటమే ప్రధాన కారణమా

-అధిష్టానం ఇప్పటికైనా ఇటు వైపు చూసేనా

**రాజంపేట జాడెక్కడ అంటే ఏదో అనుకోని ఆందోళన వద్దు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్త సినిమా రిలీజ్ సమయంలో అభిమానులకు ఉండే ఆత్రుత లాగా నామినేటెడ్ పోస్టులు విడుదల అయినపుడు తెలుగు తమ్ముళ్లు కూడా అదేఆవిధంగా ఆత్రుత పడడం తప్ప ఎక్కడా రాజంపేట జాడ కనిపించకపోవడంతో అసలు నామినేటెడ్‌లో రాజంపేట నోటెడ్ అవ్వదేమో అని తమ్ముళ్లు పరేషాన్ అవుతున్నారు.**



**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** రాజంపేట నియోజకవర్గానికి ఇటు వైపు ఉన్న రైల్వే కోడూరుకు భారీగా నామినేటెడ్ పోస్టులు ప్రకటించారు.అటువైపు ఉన్న రాయచోటికి పోస్టు ప్రకటించారు అయితే రాజంపేటకుమాత్రం మొండిచెయ్యి చూం స్తూ ప్రతిసారి అన్యాయం జరుగుతుందని, ఒక పార్లమెంట్ కేంద్రంలో ఎంతో మంది కష్టపడ్డ నాయకులు ,కార్యకర్తలు ఉన్న ,అధిష్టానానికి మంచి పరిచయాలు ఉన్నా ఇప్పటికే ఎన్నో సార్లు విడుదల చేసిన నామినేటెడ్ జాబితాలో రాజంపేట జాడ ఎక్కడా లేకపోవడంపై తెలుగు తమ్ముళ్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**లోకేష్ హామీ ఏమైంది?**

ప్రతి పక్షంలో ఉన్నపుడు ఎవరైతే పార్టీ కోసం పోరాడి ఎక్కువ కేసులు ఎదుర్కొంటారో వారికి మంచి స్థానం కల్పిస్తాం అని హామీ ఇచ్చారు.అయితే రాజంపేట నియోజకవర్గం లో లోకేష్ మాట కోసం కాకుండా పార్టీ కోసం నిజాయితీగా పనిచేసిన చాలా మంది గడచిన 5ఏళ్లలో అనేక ఇబ్బందులు ఎదుర్కొని ఇప్పటికీ అవస్థలు పడుతున్నారు. ఒకవేళ రాజంపేట నియోజకవర్గంలో మిగతా 2లో

## రెపరెపలాడుతున్న జనసేన జెండా

### -జనసేన సైనికుల్లో ఉత్సాహం

**చిట్వేలి, మేజర్ న్యూస్:**
ఎక్కడ పట్టిన ఏపల్లెలో చూసిన జనసేన జెండా రెపరెపలాడుతుంది 11 సంవత్సరాల జనసైనికుల శ్రమ వృధాగా పోలేదు మండలంలో పార్టీ ప్రారంభించినప్పుడు జెండా పట్టేందుకు కూడా ముందుకు రాని అప్పటి నాయకులు రానురాను జనసేన జెండాను చిట్వేలి మండలంలో రెపరెపలాడించారు. పది సంవత్సరాలపాటు జనసైనికులు ఎన్నో అగచాట్లు పడ్డారు. పవర్ లో ఉన్న వారి చేత ఎన్నో అవమానాలు పడ్డారు. వారి నుండి ఎన్నో ఎదుర్కొన్నారు. తట్టుకొని నిలబడ్డారు. 2024లో కూటమిగా ఏర్పడిన జనసేన, టిడిపి, బిజెపి, కూటమి ఘన విజయం సాధించింది రైల్వేకోడూరు మిగతా 2లో




## జోరుగా సాఫ్ట్ బాల్ కోచింగ్ క్యాంప్



**ఓబులవారిపల్లి, మేజర్ న్యూస్:** అక్టోబర్ 4 5 6 తేదీల్లో విశాఖ జిల్లా కేడీపేటలో జరిగే సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ రాష్ట్ర స్థాయి బాలబాలికల పోటీలలో పాల్గొనే కడప జిల్లా బాలబాలికల జట్లు ఓబులవారిపల్లి మండలం చెన్నరాజుపాడు లో వ్యాయామ ఉపాధ్యాయుడు అబ్దుల్ ఆధ్వర్యంలో ముమ్మరసాధన చేస్తున్నారు. ఇటీవల పుల్లంపేట ఏపీ మోడల్ స్కూల్ లో జరిగిన ఎంపికలలో సెలెక్ట్ అయిన వారికి ఇక్కడ శిక్షణ ఇస్తున్నారు. కడప జిల్లా జట్టుకు స్థాయిలో మంచిపేరు ఉండడంతో విశాఖ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో మంచి ప్రదర్శన ఇచ్చేలా శిక్షణ అందిస్తున్నారు. ఈ సందర్భంగా కోచ్ అబ్దుల్ మాట్లాడుతూ కడప జిల్లా జట్టు తప్పనిసరిగా రాష్ట్రస్థాయిలో మంచి ప్రదర్శన కనబరిస్తుందని, మిగతా 2లో



## రాజంపేట జాడెక్కడ?

**(మొదటి పేజీ తరువాయి)**అనేక మంది టీడీపీ కోసం నిజాయితీగా పని చేసిన నాయకులు కార్యకర్తలు ఉన్నారు.టెక్నాలజీ వాడుకోవడంలో ముందు ఉండే టీడీపీ పార్టీ లో నాయకుల పనితీరు,కార్యకర్తల బయో డేట్ తప్పక ఉంటుంది.మరి ఇప్పటి కైన అధిస్ఠానం రాజంపేట తెలుగుతమ్ముళ్లు కూడా గుర్తించి నామినేటెడ్ పోస్టుల్లో సముచిత స్థానం కల్పిస్తే రాజంపేట కి రానున్న కాలంలో టీడీపీ జెండా ఎగిరే అవకాశం ఉంటుందని,రాజంపేట ఉనికి రాష్ట్రంలో కనిపించాలంటే అధిస్థానం రాజంపేట తమ్ముళ్ళ వైపు చూడాలని పలువురు కోరుచున్నారు.

**టిడిపి ఓటమే జాడ లేకపోవడానికి కారణమా?**

మొన్నటి ఎన్నికలలో రాజంపేట నియోజకవర్గం లో టీడీపీ ఓటమే అధిష్టానం రాజంపేట వైపు చూడకపోవడానికి,నామినేటెడ్ పదవులలో జాడలేకపోవడానికి కారణమని పలువురు తెలియజేస్తున్నారు.రాష్ట్రంలో కూటమి సునామి ఉన్న రాజంపేట లో మాత్రం టీడీపీ ఓటమి చెందడం,అలాగే అనేక నియోజకవర్గాలలో టీడీపీ జెండా పాతడం తో గెలిపించిన నాయకులకు మొదటి ప్రాధాన్యం కల్పించాలనే ఆలోచనే నామినేటెడ్ పదవులలో రాజంపేట వెనుకబడి పోవడానికి కారణమని పులువురు తెలియజేస్తున్నారు.అయితే ఇన్నాళ్లు రాజంపేట లో ఉన్న గంధర గోళం సద్దిమనగడం,ఒంటిమిట్ట లో టిడిపి విజయం సాధించడం,చమర్తి జగన్ మోహన్ రాజు రాజంపేట ఇంచార్జి గా నియమితులు కావడం తో ఈ సారి వచ్చే నామినేటెడ్ పదవుల జాబితాలో అయినా రాజంపేట జాడ కనిపిస్తుందని కార్యకర్తలు ఆశగా ఎదురు చూస్తున్నారు.చూడాలి చంద్ర బాబు కటాక్షం రాజంపేట పైన పడుతుంధో లేదో

## జోరుగా సాఫ్ట్ బాల్ కోచింగ్ క్యాంప్

**(మొదటి పేజీ తరువాయి)**జట్టు సభ్యులు కూడా చాలా బాగా కష్టపడుతున్నారని, క్రీడలతో మంచి అవకాశాలు ఉన్నాయని, చిన్నప్పటినుండే క్రీడలు ఆడటం మొదలుపెట్టి సరైన దిశలో శిక్షణ పొందితే గొప్ప స్థానానికి ఎదగవచ్చని, అలాగే సాఫ్ట్ బాల్ లో కడప జట్టు ప్రదర్శన గొప్పగా ఉంటుందని ఆయన తెలియజేశారు. దాదాపు 35 మంది పిల్లలతో ఇక్కడ కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నామని, దాదాపు నలుగురు కోచింగ్ స్టాఫ్ తో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకర వాతావరణంలో, మంచి భోజనంతోపాటు మంచి శిక్షణ కూడా అందిస్తున్నామని వారు తెలియజేశారు. తప్పనిసరిగా రాష్ట్ర స్థాయిలో మంచి ప్రదర్శన ఇచ్చేలా కడప జట్టు విజయం సాధించేలా కృషి చేస్తామని ఆయన తెలియజేశారు.

## 15 నెలల కాలంలోనే 4.7 లక్షలకు పైగా ఉద్యోగాలు

**-ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి**



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** మెగా డీఎస్సీ ద్వారా 15,941, వివిధ ప్రభుత్వ విభాగాల్లో 9,093, పోలీసు శాఖలో 6,100, వివిధ జాబ్ మేళాల ద్వారా 92,149, వర్క్ ఫ్రం హోమ్ ద్వారా 5,500... ప్రైవేట్ రంగంలో 3,48,891... ఇలా ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో కలిపి సుమారు 4.7 లక్షలకు పైగా ఉద్యోగాలను ఈ 15 నెలల కాలంలో అందించిన ఘనత కూటమి ప్రభుత్వం దే అని ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దు కృష్ణ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## శ్రీ దుర్గదేవి అలంకరణలో అమ్మవారు...



**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలో మంగళవారం 9వ రోజు దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్థానిక పిటీఎం రోడ్డులో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి శ్రీ దుర్గదేవి అలంకరణలో అమ్మవారు మరియు కుంకుమార్చనతో ప్రత్యేక అలంకరణగా చేసి ప్రత్యేక పూజలు జరిపారు.ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ ఆశీస్సులతో ప్రతిఇంట ఆనందం వెల్లివిరియాలి

**- మదనపల్లె వైసిపి సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహమ్మద్ ఆకాంక్ష**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** కనకదుర్గమ్మ ఆశీస్సులతో ప్రతిఇంట ఆనందం వెల్లివిరియాలని మదనపల్లె వైసిపి సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహమ్మద్ ఆకాంక్షించారు.నియోజకవర్గ ప్రజలకు,పార్టీ శ్రేణులకు ఆయన దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మంగళవారం ఆయన మాట్లాడుతూ మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,రాజంపేట పార్లమెంటు సభ్యులు పివి.మిథున్ రెడ్డికి,వైసిపి నాయకులకు అమ్మవారి ఆశీస్సులతో దసరా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.నవరాత్రులు వేడుకగా చేసుకునే దసరా పండుగకు ముందే రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి బెయిల్ పైన విడుదల కావడంతో ముందే దసరా వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు.అమ్మవారి అనుగ్రహంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో,ఆరోగ్యంగా,పాడిపంటలతో రైతులు సంతోషంగా ఉండాలని,ప్రజలందరిపై అమ్మవారి అనుగ్రహం వుండాలని వేడుకున్నారు.

## కుట్రలో భాగంగానే ఏపీ లిక్కర్ స్కాంలో ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్

**- ఏసీబి కోర్టు బెయిలు మంజూరు చేయడంపై హర్షం**

**- వైకాపా యువజన విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎస్.కె ఇర్ఫాన్**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిపైన మద్యం అక్రమ కేసుల విషయంలో సరైన ఆధారాలు కూటమి ప్రభుత్వం,సిఐడి బయట పెట్టలేకపోయిందని వైఎస్సార్సీపీ యువజన విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎస్.కె ఇర్ఫాన్ ఆరోపించారు. దీంతో ఏసిబి కోర్టు సోమవారం బెయిల్ మంజూరు చేసిందని పేర్కొన్నారు.లేని మద్యం కేసును ఉన్నట్లుగా చూపించేందుకు రోజుకి ఒక కొత్త కథతో సిట్ విచారణ సాగిందన్నారు.ఇందులో ప్రభుత్వ అనుకూల మీడియా కూడా ఈ ఆటలో భాగమై,ఆధారాల్ని వెతకుండా పెద్ద శీర్షికలని కట్టుకథలు తయారుచేసి, అసత్యాలను ప్రచురించిందని పేర్కొన్నారు.ఎప్పటికైనా వస్తవాలు ప్రజలు గ్రహిస్తారని గుర్తుచేశారు.పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఎప్పటికి ప్రజలకు దూరం చేయలేరని,ప్రజలతో మమేకమై వారి విశ్వాసాన్ని చూరగొన్న ఏకైక కుటుంబం వారిదేనన్నారు.ఇటువంటి విధానాలు అవలంభిస్తే కూటమి ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## రెపరెపలాడుతున్న జనసేన జెండా

**(మొదటి పేజీ తరువాయి)**నియోజకవర్గానికి జనసేన పార్టీకి చెందిన ఎమ్మెల్యేని కూడా సాధించుకున్నారు. నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల జనసైనికులు కృషి అందరితో కలుపుకొని పోయే వారి పట్టుదల ఇక్కడ జనసేన జెండా ఎగురవేయడానికి ఎంతో దోహదపడింది. మండలంలోని జన సైనికులకు కూటమి ప్రభుత్వం ద్వారా పదవి ఫలాలు అందుతాయనుకున్న ఆశతోను అధినాయకుడిపై అభిమానంతోను వేచి చూసే పరిస్థితులు మండలంలో ఉన్నాయి. కొన్ని నెలల్లో సర్పంచ్, ఎంపీటీసీ, ఎన్నికలు రాబోతున్నాయి. ఇప్పటినుండే జనసేన పార్టీ కూటమి నాయకులతో కలిసి ఎలా ముందుకు వెళ్లాలి అన్నదానిపై ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు గ్రామాలలో సమాచారం. గ్రామ పంచాయతీల్లో గెలవాలంటే ప్రజల్లో పట్టు సాధించాలని కానుక పవర్ చూపించాల్సిన అవసరం వచ్చిందా వస్తుందా రాదా అన్న మాటకు సమాధానాలు రావడం లేదని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. జన సైనికుల ది ఒకే పట్టు సాధించడం అధినేత కోసం పోరాటం చేయడం తప్ప ఆశించి ఏమీ చేయము అన్న మాట జనసైనికుల నోట వినాల్సిన పరిస్థితి కూడా ఇక్కడ ఏర్పడింది. పార్టీలో సముచిత స్థానం కల్పించడంలో అధినాయకత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో అన్న వాటిపై భిన్నాభిప్రాయాలు వినపడుతున్నాయి. ఇప్పుడు ఎందుకు వినపడుతున్నాయి అన్న ప్రశ్నకు సమాధానమిచ్చే నాయకుడు లేదన్న మాటలు కూడా వినపడుతున్నాయి. మండలంలో జనసేన పార్టీని ముందు ముందు ఒలోపితం విధంగా తీసుకువెళ్లాలంటే చేతికి పగ్గాల అవసరమని పలువురు జనసైనికులే అంటున్నారు. మండలంలో ఎవరికి ఎలా వరిస్తాయో వేచి చూద్దాం.





## రంగ రంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవం

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండలం కె. బుడుగుంటపల్లె గ్రామం, అన్నమయ్య జిల్లాలో శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ప్రసన్నః మన గ్రామంలో దేసూరి మహేశ్వరి దేసూరి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో లక్ష్మీవేంకటేశ్వరస్వామి, కోదండరామస్వామి దేవాలయాలు ప్రతిష్టించబడినది. ఈ దేవాలయాలు తిరుమల, తిరుపతి ఆగమాల ద్వారా ప్రతిష్టించడమైనది.గత కొన్ని సంవత్సరాల నుండి తిరుమలలో జరిగిన విధంగానే బ్రహ్మోత్సవాలు అత్యంత పవిత్రముగా జరుగుచున్నాయి. మనము తిరుమలకు వెళ్ళి వ్యయప్రయాసాలకు లోను కాకుండా మన మన గ్రామంలో అదే విధంగా ఆగమ పరంగా జరిగే బ్రహ్మోత్సవాలలో పాల్గొనడం మనకు కలియుగ ప్రత్యేక్షదైనం అయిన శ్రీనివాసుడు కలిగించిన అదృష్టం అని భావించాలి. మన గ్రామంలో లక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవాలయం వెలసిన తరువాత నుండి ఎలాంటి కరువు కాటకాలు లేకుండా సుభిక్షంగా సుఖ సంతోషాలతో గ్రామ ప్రజలందరూ ఐఖ్యతతో ప్రశాంతవంతమైన జీవితాన్ని సాధిస్తూ అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రతి సంవత్సరం వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు జరుపుకుంటున్నాము. శ్రీ వేంకటేశ్వరస్వామి ఈ బ్రహ్మోత్సవాల సమయంలో గ్రామంలోని ప్రజలందరూ కులాలకు అతీతంగా పిల్లలు, పెద్దలు, యువకులు పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడం జరిగినది.బ్రహ్మోత్సవాల సమయంలో అందరూ తప్పని సరిగా నుదుటికి తిరునామం ధరించి సాంప్రదాయ వస్త్రదారణలో పాల్గొనడం జరిగినది. భక్తులందరికి ఉదయం, మధ్యాహ్నం, రాత్రికి భోజన సదుపాయం కలదు. బ్రహ్మోత్సవాల సమయంలో దేవుని ఉత్సవ వాహనాలవెంట భక్తులు పాల్గొని, ఆదేవదేవుని సేవలో పాల్గొనడంవలన మన జీవితాలు తరించి పుణ్యప్రాప్తి లభిస్తుంది. స్వామివారి సేవలోపాల్గొని ఈఅవకాశాన్ని సద్వినియోగ పరుచుకోగలరు. ఆదేవదేవున్ని రెండు చేతులతో జోడించి “గోవిందా గోవిందా అని నామస్మరణ చేసినవారి కోరికలు తప్పనిసరిగా తీరుస్తాడు. ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు, ఉదయం, సాయంత్రం కోలాటం నిర్వహించడం జరిగినది. ఆహ్వానం ఏ ఒక్కరి వ్యక్తిగత ఆహ్వానంగా భావించక అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడు వెంకటేశ్వర స్వామి వారి ఆహ్వానంగా భావించాలి. కుటుంబ సమేతముగా, గ్రామ ప్రజలు, భక్తులు అందరూ ఆహ్వానితులే.శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానము ధర్మకర్త, కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు..



## శ్రీవారి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న జనసేన నాయకులు రాయల్ గణి

**- ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆత్మీయ పలకరింపు**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.ఈ బ్రహ్మోత్సవాలకు అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన జనసేన నాయకులు రాయల్ గణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాలను ప్రత్యక్షంగా తిలకించడం తన పూర్వజన్మ సుకృతమన్నారు.ఇందులో భాగంగా ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ ఆత్మీయంగా పలకరించాలన్నారు.ఆయన ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలకు అద్భుతమైన ఏర్పాట్లు చేశారన్నారు.దేశం నలుమూలల నుండి భక్తులు తరలి రావడంతో తిరుమలగిరి కిటకిటలాడిందన్నారు.ఆలయ ప్రాంగణం శ్రీవారి నామస్మరణతో మార్మోగిందన్నారు.ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన హిందూ దేవాలయాల్లో తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయం ఒకటిగా ప్రసిద్ధిగాంచిందని,ప్రతి ఏడాది శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఎంతో బ్రహ్మాండంగా నిర్వహిస్తారని ఆయన కొనియాడారు.

## ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్.. రాజంపేటలో ఎమ్మెల్యే సంబరాలు



**రాజంపేట ,మేజర్ న్యూస్:** రాజంపేట పార్లమెంట్ సభ్యులు పీవీ మిథున్ రెడ్డి లిక్కర్ కేసులో అరెస్టై బెయిల్‌పై సోమవారం విడుదలైన సందర్భంగా రాజంపేట లోని తన కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే ఆకే పాటి అమర్నాథ్ రెడ్డి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అక్రమ కేసులు పెట్టి ప్రతిపక్ష నేతలను వేధించడం ఇప్పటికైనా కూటమి నేతలు మానుకోవాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి ,అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ సిపి అధికార ప్రతినిధి విశ్వనాథ్ రెడ్డి, డీలర్ సుబ్బరామిరెడ్డి,రాజంపేట వైయస్సార్ మండల కన్వీనర్ భాస్కర్ రాజు ,రాజంపేట టౌన్ అధ్యక్షులు కృష్ణారావు, వడ్డెరమణ, జిఎంసి శేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మునఫ్ ,గుండు మల్లికార్జున రెడ్డి,కల్యాణ్ రెడ్డి,సుబ్బరాజు,రమేష్ నాయుడు, ఖాజా మొయిద్దీన్ , సుజాత ,శ్రీవాణి , మన్నూరు నరసింహారెడ్డి, శేఖర్ రెడ్డి కౌన్సిలర్, ఎన్ఆర్ఐ ఇలియాస్, రమణ, భువనగిరి పల్లి నరసింహ, ఓబయ్య, మౌలా, ఐవారయ్య, జుబేర్, శివకుమార్ రాజు, సునీల్ కుమార్ రెడ్డి, యశ్వంత్ వర్మ , తదితరులు స్టూడెంట్ పాల్గొన్నారు వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ ప్రజలకు నీటి కొరత లేకుండా చూడడమే లక్ష్యం

**- కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి స్పష్టం**

**- రానున్న రోజుల్లో ప్రజా సంక్షేమం,అభివృద్దే నా లక్ష్యం**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పంచాయతీ ప్రజలకు నీటి కొరత లేకుండా చూడడమే తన లక్ష్యమని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి అన్నారు.మంగళవారం కురవంక పంచాయతీలో ప్రజల నీటి సౌకర్యార్థం బోర్ పాయింట్ వద్ద సర్పంచ్ పసుపులేటి చలపతి చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ చలపతి మాట్లాడుతూ ఓట్లేసి గెలిపించిన నాటి నుండి నేటి వరకు ప్రజా శ్రేయస్సుకోసం పనిచేశానని,రానున్న రోజుల్లో కూడా ప్రజా సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు.రోడ్లు కాలువలు పూర్తి చేయడం జరిగింది.ఎక్కడ కూడా వీధిలైట్లు సమస్య లేకుండా పరిష్కరించడం జరిగింది.ప్రజలకు నీటి సమస్య రాకుండా ఉండేందుకు నూతనంగా బోరు పాయింట్ పెట్టించామని తెలిపారు.గతంలో నీటి సమస్యను ప్రజలు నా దృష్టికి తీసుకువచ్చినప్పుడు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరించానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ మంజుల,వార్డు సభ్యులు నాగరాజు,తులసి శ్రీనివాసులు ప్రజలు పాల్గొన్నారు.

## రౌద్రాల అంకాళమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే నల్లారి



**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రౌద్రాల అంకాళమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు 11 రోజులపాటు జరుగుతూ ఉన్నాయి. అందులో భాగంగా 9వ రోజు దుర్గాదేవి అలంకారంలో ఉన్న శ్రీ రౌద్రాల అంకాళమ్మ ఆలయానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ కోడి రామకృష్ణారెడ్డి, కమిటీ సభ్యులు, ప్రధాన ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. 9వ రోజు మంగళవారం దుర్గాదేవి అలంకారంలో ఉన్న శ్రీ రౌద్రాల అంకాలమ్మను కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులతో కలిసి ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి దర్శించు కున్నారు. ఆలయ పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేకం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు, వారి కుటుంబ సభ్యులపై ఆ దుర్గామాత అవతారంతో పాటు, అనేక రూపాల్లో భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్న రౌద్రాల అంకాళమ్మ కరుణ, కటాక్షాలు, ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ చైర్మన్ కోడి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 11 రోజులపాటు జరుగుతున్న శరన్నవ రాత్రుల ఉత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చి అమ్మవారిని దర్శించు కుంటున్నారని, ఈ ఉత్సవాలు అక్టోబర్ 2వ తేదీ విజయదశమితో ముగియ నున్నాయని ఆయన ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి కు వివరించారు.

## టెట్ పై సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని వినతి



**పుల్లంపేట,మేజర్ న్యూస్:** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టియు నాయకులు మంగళవారం రైల్వేకోడూరు శాసనసభ్యులు ఆరవ శ్రీధర్‌ని కలిసి టెట్ పరీక్షపై సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్‌టియు నాయకులు పిల్లి రామకృష్ణ, సయ్యద్ సర్తాజ్ హుస్సేన్ మాట్లాడుతూ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ నిబంధనల ప్రకారం 2010 నుండి ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఉత్తీర్ణులు కావాలని చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. అయితే ఇటీవల సుప్రీంకోర్టు చట్టం రాకమునుపుకూడా నియమితులైన ఉపాధ్యాయులందరూ టెట్ పరీక్ష ఉత్తీర్ణలవ్వాల్సిందేనని లేకుంటే వారిని ఉద్యోగం నుండి తొలగించడం జరుగుతుందని తీర్పు ఇవ్వడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేసేట్టుగా కృషి చేయాలని వారు వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ, తమిళనాడు ప్రభుత్వాలు కూడా సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ కు వెళ్తున్నాయని ఆంధ్రప్రదేశ్ కూడా రివ్యూ పిటిషన్ వేసి ఉపాధ్యాయులకు ఊరట కలిగించాలని వారు కోరారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తప్పకుండా తప్పకుండా విద్యాశాఖ మంత్రిమంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్తానన్నారు.

## అరణ్యం తలపిస్తున్న క్రీడా మైదానం

**- ఎక్కడ చూసినా మొక్కలు, కంప చెట్లు దర్శనం .**
**- క్రీడా మైదానం లో విషపురుగులు సంచారం.**
**- పట్టించుకోని పాఠశాల యాజమాన్యం.**
**- పిల్లలు క్రీడా మైదానం లోనికి రావాలంటే భయం.**
**- సెలవులు ఉన్న మైదానం నిర్మానుష్యంగా ఉన్న దృశ్యం.**



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండల అంటే క్రీడాకారుల పుట్టినిల్లుగా పేరు ఉంది. అటువంటిది నేడు మండలం లో క్రీడలు అడ్డాలంటే భయంతో పిల్లలు, క్రీడాకారులు ఉన్నారు కారణం ఉన్న క్రీడా మైదానం మొత్తం కంప చెట్లు, పిచ్చి మొక్కలతో నిలయంగా మారి పోయింది. పూర్తి వివరాలోనికి వెళ్తే..ఎక్కడ చూసినా మొక్కలు కంపచెట్లు నిలయం. మండలంలో ఉన్న అతి పెద్ద క్రీడా మైదానం ఈ మైదానంలో చాలా మంది జాతీయ స్థాయి కి ఆడిన క్రీడాకారులు అన్నారు. అటువంటి మైదానం నేడు అరణ్యాని తలపిస్తున్నది అనడం లో ఏటువంటి సందేహం లేదు. ఎక్కడ చూసినా మొక్కలు, కంప చెట్లు దర్శనం ఇస్తాయి.

**క్రీడా మైదానంలో విషపురుగుల సంచారం**

పెరిన కంప చెట్లు, పిచ్చి మొక్కలు మధ్య విష పురుగులు నిలయం గా మారింది. క్రీడా కారులు వీటిని చూసి మైదానం లోనికి రావాలంటే భయంతోవణికిపోతున్నారు. సమస్యను పట్టించుకునేవారు లేకపోవడం విష పురుగుల నిలయంగా మారిపోయింది ఈ క్రీడా మైదానం.

**పట్టించుకోని పాఠశాల యాజమాన్యం**

నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కి అనుబంధంగా ఉన్న ఈ క్రీడామైదానం అరవపల్లిలో ఉండడంవల్ల ఆ పాఠశాల యాజమాన్యంఈ క్రీడామైదానం గురించి పట్టించున్న దాఖలాలు లేవు. ఎపుడైనా వచ్చి క్రీడా మైదానం పరిస్థితి ఎలా ఉంది అని పరిశీలించినట్లు ఆనవాలు కూడా లేకపోవడం గమనార్హం.

**పిల్లలు క్రీడా మైదానం లోనికి రావాలంటే భయం**

ఈ క్రీడా మైదానం లోనికి పిల్లలను తీసుకొని రావాదని వారి తల్లిదండ్రులు భయంతో వణికిపోతున్నారు. విష పురుగులు సంచారం గా మారిని మైదానంలో పిల్లల ప్రమాదాల బారిన పడి అవకాశముంది అని వారు అంటున్నారు.

**సెలవలు ఉన్న మైదానం నిర్మానుష్యంగా ఉన్న దర్శనం**

ఒక్కప్పుడు పాఠశాల సెలవలు వస్తె పిల్లల తో హడావుడిగా ఉండే క్రీడా మైదానం ఇప్పుడు బోసి పోయి కనపడడం ఆశ్చర్యం కలిగించే ఉంది. మైదానం మొత్తం పిచ్చి మొక్కలు, కంప చెట్లు లతో దర్శనం ఇస్తూ ఉంది. ఈ చెట్లవల్ల క్రీడా మైదానం లోనికి పిల్లలు కూడా రావడానికి ఆఇష్టంగా ఉన్నారు. పాఠశాల యాజమాన్యం లేక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కానీ ఇకసారి ఈ క్రీడా మైదానం సందర్శించి క్రీడామైదానంలోని మొక్కలను, కంపచెట్లను తొలగించాలని స్థానికంగా ఉన్న క్రీడాకారులు, వాకర్స్ సభ్యులు , పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.



# శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

### పట్టు వస్త్రాలు సమర్పించిన ముక్కాదంపతులు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలో బుడిగుంటపల్లిలో స్థానిక నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి సతీ సమేతంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గరుడోత్సవం వేడుకలకు హాజరయ్యారు. గరుడోత్సవం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సాంప్రదాయంగా పట్టు వస్త్రాలను సమర్పించారు. గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు రూపానంద రెడ్డి దంపతులకు గ్రామస్తులు మేళా తాళాలతో ఘనంగా ఆహ్వానం పలికారు.వారినిశాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ నేపథ్యంలో వేద పండితులు పట్టు వస్త్రాలు తీసుకువచ్చిన ముక్కా రూపానంద రెడ్డి దంపతులకు పూర్ణకుంభంతో కూడా ఘన స్వాగతం పలికారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున విచ్చేసి ఈ వేడుకలను విజయవంతం చేశారు.





అనంతరం కళ్యాణోత్సవంలో పాల్గొన్న ముక్కా రూపానంద రెడ్డి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలునిర్వహించిన ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించు తాయని ప్రజలు ఐక్యతతో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోగ్రామ ప్రజలు కూటమి నాయుకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.



# మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం నేరం

### మనోజ్ రామ్నాథ్ హెగ్డే

**రాజంపేట క్రైమ్, మేజర్న్యూస్ :** మంగళవారం రాజంపేట పట్టణంలో ఏఎస్పి మనోజ్ రామ్నాథ్ హెగ్డే ఐపీఎస్ ఆధ్వర్యంలో రాజంపేట పట్టణ సీఐ బి నాగార్జున,ఎస్సై పి వెంకటేశ్వర్లు వారి సిబ్బంది ద్వారా టౌన్ లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రాజంపేట పట్టణం లో ద్విచక్ర వాహనములు నడుపుతున్నటు వంటి మైనర్ బాలురను అదుపులోకి తీసుకొని వారి తల్లి దండ్రులను పట్టణ పోలీస్ స్టేషన్ కు పిలిపించి మైనర్ బాలురులు ద్విచక్ర వాహనాలు నడపడం చట్టరీత్యా నేరము అలాగే ద్విచక్ర వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులు కూడా బాధ్యులు కావున మైనర్ బాలురకు ఎట్టి పరిస్థితుల్లో ద్విచక్ర వాహనాలు నడపమని ఇవ్వడం మరియు ప్రోత్సహించడం చట్టరీత్యా నేరము అని మైనర్ బాలురకు వారితల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం అయినది.

# మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



**రాయచోటి ప్రతినిధి, మేజర్న్యూస్ :** రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మంగళవారం రాయచోటి స్టేట్ గెస్ట్ హౌస్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య పలు ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. జిల్లాలో శాంతి భద్రతలను బలోపేతం చేయడం, నేరాల నిరోధక చర్యలు, ప్రజలకు తక్షణ న్యాయం అందించేందుకు పోలీసులు చేపడుతున్న చర్యలను ఎస్పీ మంత్రికి వివరించారు. ముఖ్యంగా రవాణా భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, మైనర్ డ్రైవింగ్ నియంత్రణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. అలాగే యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించే దిశగా పోలీసు శాఖ తరఫున సహకారం అందించనున్నట్లు ఎస్పీ తెలియజేశారు. క్రీడల ద్వారా యువతను మాదకద్రవ్యాలు, అక్రమ కార్యకలాపాల నుండి దూరంగా ఉంచడం, సానుకూల దిశగా మలచడం అవసరమని సూచిం చారు. మంత్రి ఈ సందర్భంగాపోలీసుశాఖచేస్తున్న కృషిని అభినందించారు. ప్రజా సేవలో పోలీసులు చూపిస్తున్న కట్టుబాటు ప్రశంసనీయమని పేర్కొన్నారు. రవాణా శాఖ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని, భవిష్యత్తులో యువజన క్రీడల రంగంలో కూడా సమన్వయం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశం సానుకూల వాతావరణంలో సాగగా, జిల్లాలో ప్రజా సేవలు మరింత బలోపేతంఅవుతాయని,సమన్వయంతోముందుకు తీసుకెళ్లగలమన్న నమ్మకాన్ని ఇరువురు వ్యక్తం చేశారు.

# ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్తి నారి స్వశక్తి పరివార్ కార్యక్రమం

### జడ్పీటీసీ ముద్దు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రిబ్బన్ కటింగ్



**ఒంటిమిట్ట,మేజర్న్యూస్ :** ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో. స్వస్తి నారి స్వశక్తి కార్యక్రమాన్నిఒంటిమిట్ట మండలం జడ్పీటీసీ ముద్దు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రిబ్బన్ కట్టింగ్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.అలాగే ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రజలందరి చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది మరియు గర్భవతులకు పౌష్టిక ఆహారం అందించడం జరిగింది. తరవాత చిన్నపిల్లలకు వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్త తీసుకోవాలని సరైన సమయంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని తెలియపరిచారు.యుక్త వయసు బాలికలకు పీరియడ్స్ సమయం లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియపరిచారు. రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్,గర్భశయ క్యాన్సర్ గురించి అవి ఎలా వస్తాయో ఏ కారణాల వల్ల వస్తాయో వివరించడం జరిగినది.ఈ కార్యక్రమములో కీటక జనిత వ్యాధుల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలను మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్లసుబ్బరాయుడుప్రజలకు తెలియపరి చారు.ఈ కార్యక్రమంలోపాలుగొన్నవైద్య నిపుణులు గైనకాలజిస్ట్ డా.మౌనిక,ఆప్తాల్మిక్ డాక్టర్ డా.మానసరెడ్డి, విజయ్కుమార్, సైకాలజిస్ట్ డా.నగేష్, అనస్థీషియా డా.అబ్దుల్లా, జనరల్ మెడిసిన్ డా.సునీల్, పీడియాట్రిక్డా.నరసింహమూర్తి, ఆయుష్ డా.నజిమున్నీసా సబ్ యూనిట్ ఆఫీసర్ ఐ.సుబ్బరాయుడు డిపిఎంఓ సురేష్ కుమార్ సూపర్వైజర్లు భాస్కర్ రెడ్డి లక్ష్మి నరసమ్మ టిబి సూపర్వైజర్లు శ్రీధర్ ధనుంజయ ల్యాబ్ టెక్నీషియన్ రాజ్ కుమార్ ఆరోగ్య కార్యకర్త వెంకటసుబ్బయ్య సిహెచ్ఓలు ఏఎన్ ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గోనడం జరిగినది.





# దుర్గాదేవి అలంకరణలో భద్రకాళి, భువనేశ్వరి శ్యామలాంబ





**చిట్వేలి, మేజర్న్యూస్ :** అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్న దసరా బ్రహ్మోత్సవాలు తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని పాత చిట్వేలి కోటలో వెలసిన భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి, ఆలయంలో దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. చిట్వేలి నడిబొడ్డులో వెలసిన భువనేశ్వరి శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి, శివాలయంలో అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి విశేష పూజారి కార్యక్రమాలు ప్రత్యేక అలంకా రాలు నిర్వహించారు. ఆయా ఆలయాలకు విచ్చేసే భక్తులకు అమ్మవారి మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాల వినియోగాన్ని నిర్వహించారు.

# దుర్గా దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన నల్ల గంగమ్మ తల్లి



**సంబేపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలో ని దేవర రాయి నల్ల గంగమ్మ తల్లి దసరా ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దుర్గాదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చింది ఆలయం వద్ద భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయం వద్ద తీర్థప్రసాదాలను ఆలయాలు సిబ్బంది అందజేశారు.

# సర్కిల్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన డిఎస్పి మహేంద్ర



**ములకలచెరువు, మేజర్న్యూస్ :** ములకలచెరువు సర్కిల్ కార్యాలయాన్ని మదనపల్లి డిఎస్పి మహేంద్ర మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డిఎస్పి స్టేషన్ రికార్డులను, కేసుల పరిష్కార విధానంపై ఆరా తీశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో మారుమూల గ్రామాలలో కోడి పందాలు, జూదాలనిర్వహణ, నాటు సారా తయారీ, కర్ణాటక అక్రమ మద్యం అమ్మకాలపై నిషేధం ఉందన్నారు. ఎక్కడైనా ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు చేపట్టి నట్లు తెలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మైనర్లతో వాహనాలు నడిపిన వారిపై చర్యలు తప్పవని,వాహనాలు నడిపే వారికి డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదని,హెల్మెట్లేని ప్రయాణం ప్రమా దకరమని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, అతివేగం ప్రాణాంతకమని వాహన చోదకులకు సూచనలుచేశారు.రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించకపోతే జరి మానాతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఆయన వెంట సీఐ గోపాల్రెడ్డిఎస్సైలునరసింహుడు,ఉమా మహేశ్వర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# వాసవి కన్యకాపరమేశ్వరి దేవిని దర్శించుకున్న ఎమ్మెల్యే

– అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్ష – షాజహాన్ బాషాకి ఘనస్వాగతం పలికిన ఆలయ కమిటీ



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా సోమవారం రాత్రి ఎమ్మెల్యే షాజహాన్ బాషా,విశ్వబ్రాహ్మణ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,ఆయన సతీమణి కౌన్సిలర్ పచ్చిపాల తులసి,నాగమణి తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.వీరికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పూనగంటి ఓం ప్రకాష్,ప్రధాన కార్యదర్శి దేవత సతీష్, కోశాధికారి సూరే గిరిధర్,జయం ప్రవీణ్ తదితరులు ఘనస్వాగతం పలికి ఆలయ సాంప్రదాయాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లి ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం,అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం లో నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయన్నారు.ప్రతిరోజు అమ్మవారికి విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ఆలయ కమిటీచే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారని ప్రశంసించారు.అమ్మవారి కృపా కటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి అమ్మవారి ఆశీర్వచనాలు,తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఓం ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఏడాది నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నామని,అదే స్ఫూర్తితో ఈ ఏడాది సైతం ఉత్సవాలు దిగ్విజయంగా జరుగుతున్నాయన్నారు.తమ ఆహ్వానం మేరకు ఈ ఉత్సవాలకి హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు. సోమవారం సరస్వతి దేవి,మంగళవారం మహిషాసుర మర్ధిని అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారని ఆయన వెల్లడించారు.



# పొలం ఫెన్సింగ్ ధ్వంసం చేసిన దుండగులపై చర్యలు తీసుకోండి

– డీఎస్పీకి భూయజమానులు కలాడి మోహన్ రెడ్డి,సునీత రెడ్డిల ఫిర్యాదు – చర్యలు తీసుకుంటామని డిఎస్పి మహేంద్ర హామీ

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : పొలం చుట్టూ వేసిన ఫినిషింగ్ ధ్వంసం చేసిన దుండగులపై చర్యలు చేపట్టాలని మదనపల్లి డిఎస్పి మహేంద్ర ఆదేశాలు జారీ చేశారు. మదనపల్లి మండలం కొత్తవారిపల్లి పంచాయతీ దుబ్బిగానిపల్లి సమీపంలో కలాడి మోహన్ రెడ్డి,సునీత రెడ్డిల సంబంధించిన సర్వేనెంబర్ 193 –1కు కమ్మీతో ఫినిషింగ్ వేశారు.ఈనెల 27వ తేదీన సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు పలుచోట్ల ఫినిషింగును ధ్వంసం చేశారు. ఈ మేరకు మంగళవారం కలాడి మోహన్ రెడ్డి మామ జయరాం రెడ్డి మదనపల్లి డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పి మహేంద్రకు ఫినిషింగ్ ధ్వంసం విష యం ఫిర్యాదు చేశాడు.దీంతో మదనపల్లి తాలూకా సీఐ కళా వెంకటరమణకు ఈ విషయంగా చర్యలు చేపట్టాలనిడీఎస్పీఆదేశాలుజారీ చేశారు. పోలీసులుసంఘటనస్థలాన్ని పంపి సెల్ టవర్ ఆధారంగా నిందితులను గుర్తించాలని డిఎస్పి సూచించారు.



# పాఠశాల ప్రహరీ గోడను బాగు చేయండి సార్

ప్రహరీ గోడ లేక పిల్లలకు రక్షణ కరువాయే



**చిట్వేలి మేజర్‌న్యూస్** : ఇటు మధ్య కురుస్తున్న వర్షాలకే చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ కుప్పకూలిన విషయం తెలిసినదే కానీ ఇంతవరకు మరమ్మత్తులు చేపట్టకపోవడంతో పిల్లలకు భద్రతా లోపం తలెత్తే అవకాశం ఉందని అక్కడ చూసిన ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. తూ తూ మంత్రంగా గోడ పై గోడ పెట్టి కుప్పకూలేటట్టు చేశారని విమర్శలు గొప్పమంటున్నాయి. రాబోవు వర్షాకాలంలో భారీగా వర్షాలు కురిస్తే ఉన్న కాస్త ప్రహరీ గోడ కూడా కుప్పకూలే అవకాశం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులంటున్నారు. ఎక్కువ శాతం ఆ పాఠశాలలో బాలికలు ఉన్నారని గుర్తు చేశారు. ఉదయం పాఠశాల మొదలుకొని విరామం సమయాల్లో పిల్లలకు భద్రత కరువయ్యే పరిస్థితి నెలకొంది. ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. స్వరాతగతిన శాశ్విత మరమ్మత్తులుచేపట్టిఇలాంటిఘటనలు తలెత్తకుండా చూడాలని ఆ పాఠశాలలో చదు వుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు అంటు న్నారు. చిన్నపాటి వర్షానికి ఇంత గోడ పడిపోతే రాబోవు భారీ వర్షాలకు ప్రస్తుత పరిస్థితి పిల్లలు ఆడుకునేందుకు బయటికి ఒక వేళ వచ్చిన ఆ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు పిల్లలకు భద్రత వలయంగా నిలవాల్సి వస్తే పరిస్థితి ఏర్పడింది. ఎన్ని రోజులు ఇలా దసరా సెలవులు అయిపోగానే మళ్లీ పాఠశాలలు మొదలవుతాయి. ఇలాగే ఉంటే కష్టమని తెలిసినా పాఠశాల నిధులతోనైనా మరమ్మత్తులు చేపట్టి ప్రహరీ గోడను బాగు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు ఉన్నత స్థాయి అధికారులను వేడుకుంటున్నారు.

# శ్రీ చౌడేశ్వరి ఆలయంలో అంగరంగ వైభవంగా దసరా ఉత్సావాలు

– మహిషాసురమర్థినిగా దర్శనమిచ్చిన అమ్మవారు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణం, స్థానిక నీరుగట్టువారిపల్లెలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో దసరా (శరన్నవరాత్రి) ఉత్సవాలు కన్నుల పండుగలా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా ఏనిమిదవ రోజైన మంగళవారం శ్రీ చౌడేశ్వరి అమ్మవారు మహిషాసురమర్థినిగా భకు_లకు దర్శన మిచ్చారు.ఆలయ అర్చకులు సతీష్ శర్మ ఆధ్వర్యంలో పంచామృతాభి షేకము, తీర్థప్రసాద వినియోగము,అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, మహామంగళ హారతిని అత్యంత భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు పురాణం చంద్రశేఖర్, కమిటీ గౌరవ అధ్యక్షులు మోడెం వెంకట రమణ, గౌరవ ఉపాధ్యక్షులతోపాటు కోశాధికారి రామిశెట్టి రత్నమయ్య,కార్యదర్శి పవన్ కుమార్ మరియు పాలకవర్గ సభ్యులు వేడుకలను పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది అమ్మవారి శరన్నవరాత్రి వేడుకలు అంగ రంగ వైభవంగా నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు.ఆలయంవిద్యుత్ దీపాలు,వివిధ రకాల పుష్పాలు,పూలమాలతోఆలయాన్ని శోభా యమానంగా దర్శనమిస్తోంది.శ్రీ చౌడేశ్వరి దేవి ఆశీస్సులతోప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వ ర్యాలు పొందాలని ఆకాంక్షించారు. అదే విధంగా భక్తులు నవరాత్రిఉత్సవాలకుపెద్దఎత్తున తరలివచ్చితీర్థ ప్ర సాదాలుస్వీకరించిఅమ్మవారి కృపా కటాక్షాలకు పాత్రులుకావాలన్నారు. బుధవారం ధనలక్ష్మి అలం కారంలోఅమ్మవారుదర్శనమివ్వనున్నారని తెలిపారు



# భక్తులకు మహిషాసుర మర్ధిని అలంకారంతో దర్శనం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : రైల్వేకోడూరు స్థానిక ఆర్యవైశ్య సమాజంలో దేవీ నవరాత్రుల్లో భాగంగా ఆర్యవైశ్యుల కులదేవత వాసవి కన్యక పరమేశ్వరిదేవి మహిషాసుర మర్ధిని అలంకారంతో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ రైల్వేకోడూరులోని ఆర్యవైశ్యులందరూ ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత కన్యకా పరమేశ్వరి దేవిని దర్శించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, మహిళా మండలి ,ఆర్యవైశ్య సమాజం, కన్యకా పరమేశ్వరి దేవస్థానం సభ్యులందరూ పాల్గొనడం.



# మనం సామాజిక సంస్థ సేవలు అమూల్యమైవి



**సుండుపల్లి మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా టీ సుండుపల్లి మండలం పెద్ద బలిజ పల్లెకు చెందిన 14 సంవత్సరాల విద్యార్థి నాగచైతన్యకు బోన్ బ్లడ్‌క్యాన్సర్‌ద్వారా బాధపడుతున్న విషయం వివిధ వార్తా కథనాలు సామాజిక మాధ్యమాల ద్వారా విషయం తెలుసుకున్న మనం సేవా సంస్థ ప్రముఖ వ్యాపారవేత్త యోగాంజనేయరెడ్డి సహకారంతో 50వేల రూపాయల ఆర్థిక సహాయంఅందించడం అందించేదగ్గ విషయమని సామాజిక స్పృహతో మనం సేవా సంస్థ చేస్తున్న కార్యక్రమాలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్అన్నారు.అదేక్రమంలోఇందుకూరి పల్లెలోని శివశంకర్ అనే యువకుడికి కూడా వినాయక నిమజ్జనం సమయంలో బాణాసంచా పేలి కాలికి తీవ్ర గాయం కావడంతో ఆపరేషన్ కోసం 50వేల రూపాయల సహాయాన్ని కూడా అందించడం జరిగినట్లు మనం సేవా సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# దసరా ఉత్సవాలకు ఆహ్వానం

**రాజంపేట మేజర్‌న్యూస్:** రాజంపేట పట్టణంలో వున్న శ్రీ అమ్మవారి శాల నందు శ్రీ మత్కన్యకా పరమేశ్వరీ దేవి శరన్నవరాత్ర మహెూత్సవాల సందర్భంగా.రాజంపేట ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు మంచు కంటి రవికుమార్, తలిశెట్టి రమేష్, గూనిపూటి పురుషోత్తం, రాజా బాలాజీ, బలిసెట్టి కృష్ణ, బొగ్గరపు సుధా గుప్త లు జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు ని జనసేనపార్టీ కార్యాలయం (యల్లటూరు భవన్) లో కలిసి ఆహ్వాన పత్రికను అందించి మహెూత్సవానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న పంచాయతీ కార్యదర్శి సుధాకర్



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** గవర్నమెంట్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులు ఆన్లైన్ బయోమెట్రిక్ ద్వారా ఒంటిమిట్ట గ్రామంలో మాడ వీధి దిగువ వీధి హరిజనవాడ జండా మాను వీధి పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఇంటింటా తిరుగుతూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కూటమి వప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. అంతేకాకుండా హరిజనవాడలోని మురికి కాలువల నో శుభ్రపరిచే కార్యక్రమంలో కాలువల ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించే కార్యక్రమం కూడా చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ వెంకటసుబ్బమ్మ పాల్గొన్నారు.



## ఎంపీ మిథున్ రెడ్డి కలిసిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** మంగళవారం లిక్కర్ కేసులో అరెస్టై బెయిల్ పై విడుదలైన సందర్భంగా రాజంపేట పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్ రెడ్డిని ఉదయం వారి స్వగృహం హైదరాబాద్ నందు మర్యాద పూర్వకంగా కలిసి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జి ,మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మిథున్ రెడ్డికి నియోజక వర్గంలో స్థానిక పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జరుగుతున్న కార్యక్రమాలపై ప్రస్తావించినట్లు మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెంకట్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మం గెలిచింది...మిథునన్నకు బెయిల్ లభించింది

వైసీపీ యువనాయకులు చిప్పిలి మల్లికార్జున రెడ్డి హర్షం



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిపై కూటమి ప్రభుత్వం ఏపీ లిక్కర్ స్కాంలో తప్పుడు కేసులతో అక్రమంగా జైల్లో పెట్టిందని,71 రోజుల అనంతరం ఆయనకు ఎసిబి కోర్టు బెయిల్ మంజూరు చేయడంపై వైఎస్ఆర్సిపి యువనాయకులు,మాజీ సైనికులు చిప్పిలి మల్లికా ర్జున రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగామంగళవారంఆయన మాట్లాడుతూపెద్దిరెడ్డికుటుంబాన్ని రాజకీయంగా దెబ్బతీయడానికి కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నిందన్నారు. అందులో భాగంగానే ఏపీ లిక్కర్ స్కాంలో ఇరికించి అక్రమ కేసులు బనాయించి,జైల్లో పెట్టి వేధించిందన్నారు. దురుద్దేశ్యంతో ఎంపీపై పెట్టిన కేసులు నిలబడలేదని,వైసీపీ శ్రేణుల ప్రార్ధనలు ఫలించాయని దీంతో ఆయనకు బెయిల్ మంజూరైందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నినా పెద్దిరెడ్డి కుటుంబాన్ని ప్రజల అభిమానం నుండి దూరం చేయలేరన్నారు.వర్ధమాన రాజకీయాల్లో పెద్దిరెడ్డి కుటుంబానికి విశేష ప్రజాదరణ ఉందని కొనియాడారు.ఇప్పటికైనా ఇలాంటి విధానాలను కూటమి ప్రభుత్వం మానుకోవాలని ఆయన హితవు పలికారు.

## మేధోసంపత్తి,విజ్ఞానాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలి

- కురబ కులస్తులు అన్నిరంగాల్లో ముందంజ వేయాలి
- రిటైర్డ్ గ్రూప్ కెప్టెన్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ డాక్టర్ కె.పరంధామ గౌడ్ ఆకాంక్ష
- పివికె ఫౌండేషన్ ఆధ్వర్యంలో కురుబ విద్యార్థులకు సన్మానం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మేధోసంపత్తి,విజ్ఞానాన్ని విద్యార్థులు,యువత పెంపొందించుకోవాలని డాక్టర్ పరంధామ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని సంఘం ఫంక్షన్ హాల్ నందు పివికే ఫౌండేషన్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ డాక్టర్ మర్రిపాటి రమేష్ ఆధ్వర్యంలో 2025లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కురుబ విద్యార్థులు,ఉద్యోగులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ జి.వి.రమణ ,ప్రిన్సిపాల్ డాక్టర్ చెన్నకేశవులు,రిటైర్డ్ డిగ్రీ లెక్చరర్ ఆదినారాయణ,దండు రామాంజులు,వాల్మీకిపురం ఎస్.ఐ.చంద్రశేఖర్ ,ప్రొపెసర్ డాక్టర్ గంగయ్య, విశ్రాంత జెఏఓ రెడ్డెప్ప,ప్రిన్సిపాల్ కుమార్ ,మల్లికార్జున తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో కురుబ విద్యార్థులు అత్యున్నత ప్రమాణాలతో విద్యాభ్యాసం చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అకాంక్షించారు. ఉన్నత స్థితికి చేరుకున్న తరువాత తమను ఆదరించిన సామాజిక వర్గ పిల్లల భవిష్యత్తు కొరకు తమవంతు సహాయ,సహకారాలు అందించాలని కోరారు.అదే విధంగా సామాజిక స్పృహతో సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.విద్యతోనే జాతి చాలా భవిష్యత్తు ముడిపడి ఉంటుందని తల్లిదండ్రులు గ్రహించాలన్నారు.అ దిశగా పిల్లలను ప్రోత్సహించే భవిష్యత్తు ఉజ్వలంగా వెలుగొందుతుందన్నారు.అలాగే కనకదాస చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కురుబ విద్యార్థి ,యువతను మరింతగా వెన్నుతట్టి ప్రోత్సహించడానికీ పీవీకే ఫౌండేషన్ సహకారంతో స్కాలర్షిప్స్ అందిస్తామని ప్రకటించారు.అనంతరం డీఎస్సీ, పోలీస్,యూజీ,నీట్, గెట్,10వ తరగతి,ఇంటర్, ఎన్ఐటి,త్రిబుల్ ఐటీతోపాటు విద్య,ఉద్యోగాలలో ప్రతిభ కనబర్చిన 130 మందికి ప్రతిభా పురస్కారాలను అందించి,శాలువా, జ్ఞాపిక,పూల మాలలతో ఘనంగా సత్కరించారు.అనంతరం పివికె ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మర్రిపాటి రమేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యాపరంగా అవసరమైన అన్నిసలహాలు ఇస్తూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి సంపూర్ణ సహకారం అందించడానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలకర్ణ,సాంబశివ,సిపిఐ శివ కుమార్,ప్రతాప్ పలువురు కురబ సంఘ నాయకులు,కుల బాంధవులు,విద్యార్థులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే నల్లారి



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా వాల్మీకపురం మండలం గండ బోయినపల్లి గ్రామం కోటలో ఉన్న శ్రీ సత్తెమ్మ తల్లిని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మంగళవారం మధ్యాహ్నం దర్శించుకు న్నారు. దసరా శరన్నవ రాత్రుల ఉత్సవాలు జరుగుతుండడంతో రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు, శ్రీ సత్యమ్మ తల్లి ఆలయ చైర్మన్ పులి సత్యనారాయణ రెడ్డి పిలుపుమేరకు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మంగళవారం మధ్యాహ్నం శ్రీ సత్యమ్మ తల్లి సన్నిధికి చేరుకున్నారు. బాజా భజంత్రీలు, వాయిద్యాలు, బాణ సంచాలు పేల్చి, ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో పాటు, గజ పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ దుర్గమ్మ అవతారంలో ఉన్న శ్రీ సత్యమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఆయన రాకతో ఆలయంలో నూతన శోభ సంతరించుకుంది. ఆలయ పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సమస్త శక్తుల సమన్వయ రూపిణిగా దుర్గాదేవి అవతారంలో శ్రీ సత్తెమ్మ తల్లి వర్ధిల్లుతుందని దుర్వికారాలను ఉపశమింపజేసి దుర్ఘతులను రూపుమాపే మాతృ శక్తి అని, పేర్కొన్నారు. అలాగే ఆ సత్యమ్మ తల్లి అనుగ్రహంతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర, పీలేరు నియోజకవర్గ ప్రజలకు అభిమానులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు నిరంజన్ రెడ్డి, చక్రపాణి, ప్రభాకర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ఓబుల్ రెడ్డి, చిన్నపరెడ్డి ,గ్రామ సర్పంచ్ గుర్రప్ప, రమేష్ , బాబు, హరి, శేఖర తదితరులు పాల్గొన్నారు.





## శ్రీవారి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న జనసేన నాయకులు రాయల్ గణి

– ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆత్మీయ పలకరింపు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.ఈ బ్రహ్మోత్సవాలకు అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన జనసేన నాయకులు రాయల్ గణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాలను ప్రత్యక్షంగా తిలకించడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. ఇందులో భాగంగా ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ ఆత్మీయంగా పలకరించాలన్నారు.ఆయన ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలకు అద్భుతమైన ఏర్పాట్లు చేశారన్నారు. దేశం నలుమూలల నుండి భక్తులు తరలి రావడంతో తిరుమలగిరి కిటకిటలాడిందన్నారు.ఆలయప్రాంగణంశ్రీవారినామస్మరణతో మార్మోగిందన్నారు.ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన హిందూ దేవాలయాల్లో తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయం ఒకటిగా ప్రసిద్ధిగాంచిందని,ప్రతిఏడాదిశ్రీవారివార్షికబ్రహ్మో త్సవాలుఎంతోబ్రహ్మాండంగానిర్వహిస్తారనిఆయన కొనియాడారు.

## నిరాడంబరంగా డిఎల్ ప్రదీప్ పుట్టినరోజు వేడుకలు

– శుభాకాంక్షలు తెలిపిన పలువురు పాత్రికేయులు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె 10టివి పాత్రికేయుడు డిఎల్ లక్ష్మీపతి కుమారుడు డిఎల్ ప్రదీప్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం నిరాడంబరంగా జరిగాయి.ఇందులో భాగంగా ది మదనపల్లి ప్రెస్ క్లబ్ పాత్రికేయులు చిన్నారి డిఎల్ ప్రదీప్ కు మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 10 టీవీ రిపోర్టరుగా లక్ష్మీపతి సమాజానికి నిస్వార్థమైన సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు.తన తండ్రి అడుగుజాడల్లో నడిచి ప్రదీప్ ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో మంచి స్థితికి ఎదగాలన్నారు.అదేవిధంగా సామా జికసేవా కార్యక్రమాలలోముందుండాలని,తద్వారా తల్లి దండ్రులు,అవ్వతాతలకు మంచి పేరు తెచ్చి పెట్టాలన్నారు.నిరంతరం చిరునవ్వులు చిందిస్తూ హుషారుగాఉండేడిఎల్ప్రదీప్ఇలాంటి పుట్టిన రో జు వేడుకలుమరెన్నోజరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నతశిఖరాలనుఅధిరోహించాలని ఆకాంక్షించారు.



# గండబోయినపల్లిలో ఘనంగా దుర్గాష్టమి వేడుకలు



### ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ప్రత్యేక సత్కారం

**కలకడ, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా, పీలేరు నియోజకవర్గం, వాల్మీకిపురం మండలం, గండబోయినపల్లి గ్రామంలో శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయంలో దుర్గాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఆలయ కమిటీ చైర్మన్ పులి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రత్యేకంగా జరిగింది. ఉదయం నుంచి ఆలయ ప్రాంగణంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించగా, ప్రతి ఒక్కరికి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంలో పీలేరు నియోజకవర్గం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తమ కుటుంబ ప్రింట్సమేతంగా హాజరై, అమ్మవారికి ప్రత్యేక అర్చనలు చేయించుకోవడం విశేషం. తరువాత ఆలయ కమిటీ తరఫున మీడియా ప్రతినిధులను శాలువా కప్పి సత్కారం చేసి ఘనంగా గౌరవిం చారు. సమాజానికి అహర్నిశలు సేవలందించే మీడియాను గౌరవిం చడం ద్వారా ఈ వేడుకలు మరింత ప్రత్యేకత సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ "శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయం ఈ ప్రాంత ప్రజల విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనం. ఇక్కడ జరిగే ఉత్సవాలు ప్రతి ఇంటికీ శుభాన్ని తీసుకువస్తాయి. ముఖ్యంగా మీడియా ప్రతినిధులను ప్రత్యేకంగా గౌరవించడం అనేది ఎంతో సంతోషకరమైన విషయం. ప్రజల సమ స్యలను వెలుగులోకి తెచ్చే మీడియా ప్రతినిధులు భగవంతునిఆశీస్సులుపొందాలని కోరుకుంటు న్నాను" అని పేర్కొన్నారు. ఈ వేడుకలో పీలేరు నియోజకవర్గం నుండి పలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. వారిలో జానం గంగిరెడ్డి, గుండ్లూరి గోపి, షేక్ మస్తాన్ సాహెబ్, ఈశ్వర్ గౌడ్, సుఫీ, సీనియర్ రిపోర్టర్ జిక్రియ, హఫీజ్,కిల్లావిజయ్‌కుమార్ నాగరాజు, శ్రీనివాసులు, గుర్రంకొండ శ్రీధర్,రాయచోటి బాల కృష్ణారెడ్డి,ఆలయకమిటీసభ్యులుచక్రపాణి, ప్రభాకర్ రెడ్డి, అమర్నాథరెడ్డి, ఓబుల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, చిన్నపరెడ్డి, రమేష్ బాబు, హరి శేఖర, భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు తదితరులు ఉన్నారు.



# అన్నమయ్య జిల్లాలో డ్రోన్లతో నిఘా



**రాజంపేట క్రైమ్, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లాలో డ్రోన్ల సహాయంతో నిఘా బలోపేతం చేశారు. సోమవారం రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, మార్కెట్లు, రద్దీ ప్రదేశాలు, కొండలు, నదులు వంటి ప్రాంతాల్లో పర్యవేక్షణ చేపట్టారు. పేకాట స్థలాలు, ఓపెన్‌డ్రింకింగ్,గంజాయి వినియోగం-విక్రయంపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజలశాంతిభద్రతమాపరమావధిఅనిఎస్పీ తెలిపారు. అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.



# ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల అధ్యక్షులుగా మల్లికార్జున, విజయ్ కుమార్

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :**
ములకలచెరువు మండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా గంగిరెడ్డిపల్లి మల్లికార్జున, (ఎంఎస్పి) మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఎం.విజయ్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ మేరకు ములకలచెరువు మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ నాయకులు సొట్టా నరేంద్రబాబు మాదిగ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తంబళ్లపల్లి నియోజకవర్గ ఇన్చార్జి తిరుపాల్ మాదిగల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా తంబళ్లపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ప్రతాప్ కుమార్ వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన మండల ఎంఆర్పిఎస్ ఎంఎస్పి కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా గంగిరెడ్డిపల్లి మల్లికార్జున, ఉపాధ్యక్షుడిగా తుడుం హరిబాబు,





అధికార ప్రతినిధిగా కందుకూరు నరసింహులు, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్, మండల యువసేన అధ్యక్షులుగా బాలినేని రవీంద్రలను ఎంపిక చేశారు. అదేవిధంగా మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్పి) మండల అధ్యక్షులుగా ములకలచెరువు విజయ్ కుమార్, మండల గౌరవ అధ్యక్షులుగా తుడుం శ్రీరాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మేకల పెద్ద ఆంజనేయులు, అధికార ప్రతినిధిగా బోనాసి రెడ్డప్ప,ఉపాధ్యక్షులుగారెడ్డప్పలను ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షులుమల్లికార్జున,విజయ్‌కుమార్ లు మాటాడుతూఎమ్మార్పీఎస్,ఎంఎస్పి మండల అధ్యక్షులుగా ఎంపిక చేసిన జాతీయ నాయకులు నరేంద్ర బాబు మాదిగ, జిల్లా ఇన్చార్జ్ డానిల్ మాదిగ, నియోజకవర్గం అధ్యక్షులు ప్రతాప్ కుమార్ ఇన్చార్జి తిరుపాల్ మాదిగలకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో మాదిగల అభివృద్ధి కోసం, మాదిగల హక్కుల కోసం, మందకృష్ణ మాదిగ ఆశయాల కోసం పనిచేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వెంకటప్ప మాదిగ, చౌడప్ప, రామప్ప, ఎమ్మార్పీఎస్ పిటీఎం మండల అధ్యక్షుడు మబ్బు రామచంద్ర, ములకలచెరువు మండలం మాజీ అధ్యక్షుడు బోనాసి కృష్ణప్ప, కురబలకోట మండల మాజీ అధ్యక్షుడు తెట్టు కుమార్, దేగాని కుమార్,మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, మండల నాయకులు తోపు రమణ, ప్రసాద్ కుమార్, రమణప్ప, అల్లు గుండు సురేంద్ర, రమణ, రామచంద్ర, గంగరాజు, రాము, శివన్న,వీరప్ప, కొండయ్య, మహిళ నాయకురాలు గంగులమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్‌లకు వాహనాలు ఇస్తే శిక్షలు తప్పవు

### ఎస్ఐ మల్లికార్జున రెడ్డి



**నందలూరు మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా ఎస్పి ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు మంగళవారం నందలూరు ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో మైనర్ లకు డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం నేరం అని, మైనర్ పిల్లలు వాహనాలు నడిపితే రవాణా చట్టం ప్రకారం వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుంది తెలిపారు. పిల్లలకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగును. కావున తల్లిదండ్రులు వారి పిల్లల కు ద్విచక్ర వాహనాలు ఇవ్వకుండా ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నందు వాహనదారులకు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది.

# రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

### ఓటు చోరి వ్యతిరేక ఉద్యమానికి ప్రజలు మద్దతునివ్వాలి - కాంగ్రెస్ నేత ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ ఉద్యమం - ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.తులసి రెడ్డి



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : దేశంలో ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఏఐసీసీ,పీసీసీ పిలుపు మేరకు మంగళవారం మదనపల్లె టౌన్ బెంగుళూరు బస్టాండు ఇందిరమ్మ సర్కిల్ వద్ద ఎస్.రెడ్డీ సాహెబ్ ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణ ఉద్యమానికి ప్రజల నుంచి మద్దతు లభించింది. ఈ కార్యక్రమానికి అతిథిగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.తులసి రెడ్డి విచ్చేసారు. ఈ సందర్భంగా తులసి రెడ్డికి రెడ్డీ సాహెబ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎన్.తులసి రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన నియంతృత్వ పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అవమానపరిస్తోందని ప్రజల ఓటు హక్కును దోచుకుంటోందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను ప్రశ్నిస్తున్న వారి ఓట్లను గల్లంతు చేస్తూ లేని వారి ఓట్లను ఓటర్ల జాబితాలోకి ఎక్కించి దొంగఓట్లతో మూడోసారి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. దీనిని అరికట్టడానికి కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేస్తున్న ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలు చేయడం హర్షణీయమ న్నారు. ఉద్దేశపూర్వకంగా ఓట్ల తొలగింపునకు పాల్పడు తున్న అధికారులు,ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 15 నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణ ఉద్యమానికి ప్రజలు మద్దతు తెలిపి భాగస్వాములు కావాలని, తమ ఓటు హక్కును కాపాడుకోవాలని,బిజెపి అరాచకాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బిజెపి అనుసరిస్తున్న ఓటు చోరీతో ప్రజల రాజ్యాంగ హక్కులు కాలరాయబడుతున్నాయని విమర్శించారు. నిజమైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోవడంతో తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకునే స్వేచ్ఛను కోల్పోతున్న దుస్థితి బాధాకరమన్నారు. ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందని తనకు అనుకూలమైన రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకుంటోందని చెప్పారు. దీనిని ప్రజలు క్షమించరని, దీనికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై ఆర్ఎస్ఎస్,బిజెపి ప్రభుత్వాలకు ఏమాత్రం గౌరవం లేదని ఆరోపించారు. ఈ దేశంలో ప్రతి పౌరుడు రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కును వినియోగించు కోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అధికార దాహంతో బిజెపి ప్రభుత్వం ఈసీని తన చెప్పుచేతుల్లో పెట్టుకొని ఓటరు జాబితాలో అక్రమాలకు పాల్పడుతుందని ఆయన ఆరోపించారు. చివరిగా కాంగ్రెస్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే.బాషా ఎన్నికల సంఘం పారదర్శకంగా ప్రజలకు జవాబుదారీగా ఉండాలని కానీ మోడీ పాలనలో ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందన్నారు. ఇది క్షమించరాని నేరమన్నారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్ పార్టీ క్షమించదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ యువ నేత ఎంపీ రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రజాచైతన్య కార్యక్రమాలు నిత్యం



కొనసాగిస్తామన్నారు. ఓటు హక్కు కోల్పోయిన ప్రతి ఒక్కరికి దానిని తిరిగి అందించేంత వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. దేశంలో ఓటర్ల జాబితాలో స్పష్టమైన ఫోటోలతో ఓటరు వివరాలు ఉండా లని తెలిపారు. ఎన్నికల ముందు ఓటరు జాబితాలో చేసే మార్పులు చేర్పులకు సంబంధించిన పూర్తి వివరాలను బహిరంగంగాఉంచాలన్నారు. తొలగించిన ఓట్లలో తప్పులు దొర్లితే సమస్య పరిష్కారానికి ప్రజలకు అందు బాటులో ఫిర్యాదుల వ్యవస్థ ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు మీనా కుమారి, నిమ్మనపల్లె పార్టీ అధ్యక్షులు ముబారక్,టౌన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మహబూబ్ పీర్,నాగరాజు, పాలేటి, రాజశేఖర్ నాయక్,భాను, సోమశేఖర్,కరామత్ బాషా,సీటీఎం రవిపెద్దసంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.లక్ష్మీనరసయ్య ఆకస్మిక సందర్శన



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.లక్ష్మీనరసయ్య మంగళవారం మదనపల్లె పీపీ యూనిట్‌ను సందర్శించారు. ఇందులో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.లక్ష్మీ నరసయ్య పీపీ యూనిట్ రిజిస్టర్లను పరిశీలించి, యూనిట్‌లో జరుగుతున్న అన్ని ఆరోగ్య కార్యక్రమాలను సమీక్షించారు.ఈ సందర్భంగా డా.లక్ష్మీనరసయ్య పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రజలకు సీజనల్ వ్యాధులపై విస్తృతంగా అవగాహన కల్పించారు.ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా,వైరల్ ఫీవర్,డయేరియా వంటి వ్యాధుల నివారణకు శుభ్రత పాటించాలి,తాగునీటిని మరిగించి వాడాలి, దోమల పెంపకం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి ఉచిత వైద్య సేవలు,ఔషధాలు మరియు ప్రయోగశాల సౌకర్యాలను ఉపయోగించుకోవాలని సూచించారు.అదేవిధంగా ఆరోగ్య సిబ్బంది సీజనల్ వ్యాధులపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి,కేసులు వెలుగులోకి వచ్చిన వెంటనే తక్షణమే స్పందించాలని ఆదేశించారు.ప్రజారోగ్య పరిరక్షణలో సిబ్బంది పాత్ర ఎంతో ముఖ్యమని,సమయానికి చర్యలు తీసుకోవడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని అరికట్టవచ్చని ఆయన చెప్పారు.అదే విధంగా డా.లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ ఫీల్డ్ లెవెల్ లో డాక్టర్లు మరియు హెల్త్ సిబ్బంది జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు (టీబీ నిర్మూలన,ఎన్.టి.ఇ.పీ,మలేరియా నిర్మూలన,లేప్రసి వ్యాధి నియంత్రణ మొదలైనవి) మరియు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా పర్యవేక్షిస్తూ గ్రామీణ స్థాయి నుండి ఫీల్డ్ స్థాయిలో కృషి చేసి,నిర్దేశించిన లక్ష్యాలను విజయవంతంగా అధిగమించాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్,టిబి సూపర్వైజర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

# అసమర్థ కౌన్సిల్ కారణంగానే ప్రజలకు ఇబ్బందులు

- టీ,స్నాక్స్ కోసమే సమావేశామా, అజెండాపైన చర్చించరా..?
- మదనపల్లి అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తున్న వైసీపీ కౌన్సిలర్లు
- 20వ వార్డు టిడిపి కౌన్సిలర్ తులసి రామకృష్ణ ఆచారి ఆగ్రహం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె మున్సిపాలిటీ అసమర్థత కౌన్సిల్ కారణంగా అభివృద్ధి లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మదనపల్లె మున్సిపాలిటీ 20వ వార్డు కౌన్సిలర్ తులసి రామకృష్ణ ఆచారి తీవ్ర ఆరోపణలు చేశారు. మంగళవారం కౌన్సిలర్ తులసి రామకృష్ణ ఆచారి పాత్రికేయులతో మాట్లాడుతూ టీ,స్నాక్స్ కోసమే సమావేశామా అభివృద్ధి,అజెండాపైన చర్చించరా, మున్సిపల్ కౌన్సిల్ తీరుపైన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.అభివృద్ధి పనులకు సంబంధించిన అనుమతులు,నిధుల వినియోగంలో కౌన్సిల్ అలసత్వాన్ని ఆమె ప్రశ్నించారు.96 పనులు అజెండాలో వస్తే కేవలం 25 మాత్రమే అనుమతులు ఇచ్చారు.మిగిలిన వాటి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.14 ఫైనాన్స్ నిధులు వినియోగిం చుకోవడం లేదన్నారు.అసమర్ద పరిపాలనకు ఇదో నిదర్శనమన్నారు.ప్రశాంత్ నగర్ లో కాలువ నిర్మాణానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా చొరవ తీసుకుంటే కౌన్సిల్లో మెజారిటీ వుందని టెండర్ విషయంలో అడ్డుకోవడం సమంజసమా అని నిల దీశారు .ప్రజల చేత ఎన్నోబడి వుంటే ప్రజా సమస్యలు తెలిసి వుండేవి.అపోజిట్ పార్టీ వారి నామినేషన్లు చించివేసికౌన్సిలర్లగాఎన్నికయితే ఇలాగే వుంటుందని ఎద్దేవా చేశారు.చేతగాని వీరి పాలన ద్వారా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వంనుంచినిధులు వస్తుంటే వినియోగిం చుకోవడంలో వైఫల్యమైన కౌన్సిల్ రాజీనామా చేసిఇంట్లోకూర్చోవాలేతప్ప,ఇలా అభివృద్ధికి అడ్డంకులు సృష్టించకూడదని ఆమె హితవు పలికారు.

# రామిరెడ్డిగారిపల్లెలో శరవేగంగా సిసి రోడ్డు నిర్మాణ పనులు

– పరిశీలించిన తెలుగుదేశం నేత కొల్లే వేణుగోపాల్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పొన్నీటిపాళ్యం పంచాయతీ,రామిరెడ్డిగారిపల్లెలో శరవేగంగా సిసి రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలుగుదేశం పార్టీ నాయకులు కొల్లే వేణుగోపాల్ పేర్కొన్నారు.ఇందులో భాగంగా మంగళవారం ఆయన సిసి రోడ్డు నిర్మాణ పనులను టిడిపి నాయకు లతో కలిసి పరిశీలిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా నాయకత్వంలో మదనపల్లి నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఇందులో భాగంగా పొన్నీటిపాళ్యం పంచాయతీ అభివృద్ధికి ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ప్రశంసిం చారు. మౌలిక సదుపాయాల కల్పనకు తగినన్ని నిధులు కేటాయిస్తున్నారని కొనియా డారు. ఇటీవల రామిరెడ్డిగారి పల్లెలో సిసి రోడ్డుకు భూమిపూజ చేశారని,ఆ సీసీ రోడ్డు పనులు త్వరితగతిన చేపట్టి నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేస్తామన్నారు.ఎమ్మెల్యే సహకారంతో పంచాయతీని మరింత అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.సొంత పంచాయతీ అభివృద్ధిలో తాను భాగస్వామిని కావడం ఆనందంగాఉందన్నారు.ఈకార్యక్రమంలో కూటమి నాయకులు హర్షవర్ధన్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,బెల్లం కిట్టన్న,బీదంగురునాథ్ యాదవ్, పి.వెంకటరమణారెడ్డి, టి.వెంకటరమణారెడ్డి, కే.రెడ్డెప్ప,సద్దల చెంద్రాయుడు,జెసిబిఈశ్వర్‌నాయుడు,రాజు, పోలిశెట్టివెంకటరమణ,సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో మచ్చలేని నాయకుడు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి

– లిక్కర్ స్కాం కేసులో బెయిల్ మంజూరు కావడం శుభపరిణామం – వైస్ ఛైర్మన్ నూర్ అజాం,కౌన్సిలర్ బిఏ ఖాజా హర్షం

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రాజకీయాల్లో మచ్చలేని నాయకుడిగా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి గుర్తింపు ఉందని,ఆయనకు లభిస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక కూటమి ప్రభుత్వం ఏపీ లిక్కర్ స్కాంలో తప్పుడు కేసులు బనాయించి,అక్రమంగా జైల్లో పెట్టిందని వైస్ ఛైర్మన్ నూర్ అజాం,కౌన్సిలర్ ఖాజాలు ఆరోపించారు. మంగళవారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ ఏపీ లిక్కర్ స్కాంలో అరెస్టయిన 71 రోజుల తర్వాత ఎంపీ మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.తన రాజకీయ జీవితంలో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఏనాడు అవినీతి,అక్రమాలకు పాల్పడలేదని స్పష్టం చేశారు.అయితే ఏపీ లిక్కర్ స్కాంలోఎంపీమిథున్ రెడ్డి హస్తం ఉందని కూటమి ప్రభుత్వం హడావిడి చేసి అక్రమంగా అరెస్టు చేసిందని విమర్శించారు.భారత న్యాయ వ్యవస్థ సర్వోన్నతమైనదని,అక్రమకేసులునిల బడవని, న్యాయవ్యవస్థపైతమకు సంపూర్ణ విశ్వాసం ఉందని వారు పేర్కొన్నారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పెద్దిరెడ్డి కుటుంబంపై ఇటువంటి కుయుక్తులు మానుకోవాలనిహితవుపలికారు. కూటమి ప్రభుత్వ విధానాలు ఇలాగే కొనసాగితే ప్రజలు బుద్ధి చెప్పే రోజులుదగ్గరలోనేఉన్నాయనివారు హెచ్చరించారు.



# ఏడుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్

ఎస్సై నవీన్ బాబు



**చిట్వేలు మేజర్ న్యూస్ :** చిట్వేలి మండల పరిధిలోని తుమ్మ కొండ గ్రామ సమీపాన ముళ్ళ పొదల్లో సుమారు 7 మంది పేకాటరాయిలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై నవీన్ బాబు, మాట్లాడుతూ పోలీసులకు అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి పేకాట ఆడుతున్న వారిపై దాడి చేశామన్నారు. వారి నుండి 18600 నగదు స్వాధీనం చేసుకుందామన్నారు.మూడుదివ్యచక్ర వాహనాలు 6 సెల్ ఫోన్లు వారి నుండి స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేశామన్నారు. జూదం చట్టరీత్యా నేరమని ఇలాంటివాటిపైప్రత్యేకదృష్టిపెడతామన్నారు. పేకాట, కోడి, పందాలు అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ఉక్కు పాదం మోప్పుతారని తెలియజేశారు.

# ఊరి మధ్యలో మురుగునీటి గుంత

– పట్టించుకోని అధికారులు – ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**సంబేపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని పాండురాజుల బండమీద పూరి నడిబొడ్డున మురుగునీటి గుంత ఉంది ఈ గుంతలో లార్వా దోమలు విపరీతంగా అభివృద్ధి చెందడంతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉంది ప్రభుత్వాలు మారుతున్న అక్కడ నివసించే ప్రజల గోడు మాత్రం మారడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు ఊరి మధ్యలో ఉన్న మురుగునీటి గుంతను పుడ్పించాలని పలుమార్లు సంబంధిత అధికారులకు తెలిపిన ఎటువంటి ఫలితం లేదని చెబుతున్నారు చిన్నపాటి వర్షం పడిన నీరు మొత్తం ఆ మురుగునీటి గుంతలో కి వెళ్తుంది దీంతో నీరు తగ్గకుండా నిండుకుండలా ఉంది దీంతోపాటు వీధుల్లో కూడా మురుగునీరు మారుతుంది ప్రజలు బయటకు వెళ్లాలంటే అడుసు తొక్కాల్సిన పరిస్థితి నెలకొందని తెలియజేశారు ప్రజలు రోగాల బారిన పడకముందే సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# సాయి నగర్‌లో అమ్మవారి దర్శనం

టిడిపి నేత పుత్త బాబు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** శరన్నవరాత్రుల ఉత్సవాల భాగంగా మంగళవారం మండలంలోని సాయి నగర్ గ్రామం లోని శ్రీ భద్రావతి బావ నారాయణ స్వాముల ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ అమ్మవారిని మంగళవారంటిడిపి నేత బాబు కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించు కున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడేళ్లగా దసరా ఉత్సవాల్లో భాగంగా 9 రోజులపాటు అమ్మవారు వివిధ అలంకారాలతో భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తుందని గ్రామంలో ప్రతి కుటుంబానికి దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలని అమ్మవారి దర్శనం తన్మయ శోభితం అని తెలిపారు ఆలయ అర్చకులు అమర్నాథ్ శర్మ మాట్లాడుతూ దేవీ నవరాత్రుల సందర్భంగా 9వ రోజు దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజా అభిషేకాలు నిర్వహించి భక్తాదులకు తీర్థ ప్రసాదాలు నిర్వహించామని అమ్మవారి అనుగ్రహం ప్రతి ఒక్కరికి కలగాలని అన్నారు ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు